# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-1, సంచిక-5 16-డిసెంబర్ - 2013 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## కారుచీకటిలో ఒక కాంతిరేఖ డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళా రైతులు

ఈ రోజు ఉదయం ఏ పేపరు, ఛానల్‌చూసినా మనకు కన్పించే ప్రముఖ వార్తలు అప్పుల్లో కూరుకుపోయిన ప్రత్తి రైతుల ఆత్మహత్యలు, తుపాన్‌లు, వరదల వల్ల పంటనష్టంతో రైతుల ఆత్మహత్యలు, ఎండిపోయిన పొలాలలో రైతుల ఆత్మహత్యలు, నాసిరకం విత్తనాలతో మొలకలురాక ఆత్మహత్యలు. పోయిన 10 సం॥లలో వ్యవసాయక దేశమైన భారతదేశంలో ప్రతీ రాష్ట్రంలోనూ ఆర్థిక కారణాలవల్ల సుమారు 2 లక్షలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ అటువంటి సంక్షోభ దశలో ఒక కాంతిరేఖ మన రాష్ట్రానికి చెందిన వెనకబడిన ప్రాంతమని చెప్పబడే మెతుకు సీమ మెదక్ జిల్లాలో డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ పేరుతో సుమారు 60 గ్రామాల్లో ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతుల్లో జీవిస్తున్నారని వారి స్థితిగతులను ప్రత్యక్షంగా చూసి రావాలని "లోకవిద్య ప్రపంచం" బృందం కొంతకాలంగా ఎదురుచూస్తోంది. 22 నవంబర్ 2013న "కుటుంబ వ్యవసాయ దినం" సందర్భంగా అంతర్జాతీయ ఆహార సంస్థ పిలుపుమేరకు అనేక దేశాలతో పాటు పండగ జరుపుకునే మహిళా నాయకురాళ్ళతో లోకవిద్యా ప్రపంచం గడపడం జరిగింది.

మనదేశంలో సాగుచేసే భూమి 141 మిలియన్ హెక్టార్లు కాగా అందులో 85 మి.హె. భూమి (60 శాతం) వర్షాధార ప్రాంతంగా వుంది. ఇది దేశంలో 177 జిల్లాలలో విస్తరించివుంది.

1960ల నుంచి హరితవిప్లవం పేరుతో ప్రవేశపెట్టిన విధ్వంసకర విధానం ఆహారధాన్యాల ఉత్పత్తిలో అప్పటివరకు అమలులో వున్న చిరుధాన్యాల ఉత్పత్తిని నిర్లక్ష్యం చేసి అధికనీటిపారుదలతో పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సాహించడం, నీటిపారుదల ప్రాజెక్టులతో కాల్వల ద్వారా భూములకు నీటిసరఫరా, ఆధునిక యంత్రాలు, ట్రాక్టర్లు, ఎరువులు, హైబ్రిడ్ వంగడాలు, రసాయనిక ఎరువుల ప్రవేశంతో వ్యవసాయం వాణిజ్యంగా మారింది, నీటి పంపకాల్లో అసమానతలు, ప్రాజెక్టు ఎగువన అధికనీటి వాడకం, కాల్వ చివరి భూములకు నీరందక పోవడం, ప్రత్తి, మిరప, పొగాకు వంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు రేటు నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వ పెత్తనం, వ్యవసాయ రంగంలో ఋణాల కొరత, విచ్చలవిడిగా రసాయనిక ఎరువుల క్రిమిసంహారక మందుల వినియోగంతో భూసారం కోల్పోవడం, అధిక నీటి వాడకంతో పంటదిగుబడులు తగ్గడం, పెట్టిన పెట్టుబడికి తగిన గిట్టుబాటు రేటు లభించక రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం నిత్యకృత్యమైంది. భూమికి మేలు చేసే వానపాములతో సహా అన్ని రకాల జీవజాతుల్ని పురుగుమందుల ద్వారా నిర్మూలించివేయటంతో పాలకుల విధ్వంసకర 'ఆకుపచ్చ విప్లవం' జీవవైవిధ్యం, పర్యావరణ పరంగా తీవ్రమైన నష్టాలకు కారణమైంది. 2013 బడ్జెట్లో భూసారం పెంచేందుకు మళ్ళీ భూమిలో నశించిన సూక్ష్మజీవుల్ని పున:ప్రవేశానికీ పంజాబ్, హర్యానాలో 5000 కోట్ల రూ॥లను కేంద్రప్రభుత్వం కేటాయించిందంటే ఈ విధ్వంసకర విధానం తెచ్చిన నష్టం గూర్చి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

ఈ నేపథ్యంలో డి.డి.ఎస్ పస్తాపూర్ మహిళలు చిరుధాన్యాల ఉత్పత్తితో స్వావలంబన ద్వారా విజయం సాధించారనటంలో సందేహం లేదు. ఒక ఎకరం, 2 ఎకరాలు గల దళిత మహిళా రైతులు, ఎకరంలో 15 నుంచి 20 రకాల పంటలు పండించడం వల్ల సం॥ పొడుగునా పనిదొరుకుతోంది. పశువుల పెంపకంతో సమృద్ధిగా పాలు, పెరుగేకాక పశువుల పేడ, కంపోస్టు వాడుతూ హానికరమైన రసాయనిక ఎరువులను త్యజించారు. సహజ ఎరువులు వాడకం ద్వారా, తమ పొలాలలో పండిన పంట నుండి మేలైన వంగడాలను సాంప్రదాయ పద్ధతిలో విత్తనాలను శుద్ధిచేసి, భద్రపరుచుకుంటున్నారని బహుళజాతి కంపెనీల బి.టి. జి.యం. హైబ్రిడ్ విత్తనాలను తరిమేశారనీ వెళ్ళడయ్యింది. పెట్టుబడిలేని వర్షాధార వ్యవసాయంలో కుటుంబానికి కావల్సిన ఆహారం, పప్పులు, నూనెలు తమ పొలాల నుండి పొందడమే గాక లాభాల బాటలో వున్నారంటే, ఇక్కడ ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదంటే దీన్ని గూర్చి ప్రతీ ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరముందన్నది నిర్వివాదం.

చిరుధాన్యాల ప్రాధాన్యత : మినుములు, బొబ్బర్లు, అనుములు, రాగులు (తైదులు), కొర్రలు, ఉలవులు, అరకలు, గడ్డినువ్వులు, వరి, సజ్జలు, కోడిసామలు, మంచినువ్వులు, జొన్నలు, కందులు, అలసందలు, బీన్స్, పెసలు, ఆవ, కుసుమ మొ॥వి. శరీరానికి కావల్సిన శక్తి, రోగనిరోధకత ఇవ్వటంతో వారికి వైద్యరంగం మీద ఖర్చు లేదని తెల్సింది.

చిరుధాన్యాల సాగుకు 300-500 మి.మీ. వర్షపాతం వుంటే సరిపోతుంది. అంటే వరి, గోధుమసాగుకు వాడే నీటిలో 30శాతంచాలు. కిలో వరిధాన్యం ఉత్పత్తికి 4000 లీటర్లు నీరు అవసరం అయితే చిరుధాన్యాల ఉత్పత్తికి వర్షదారం (1000 లీటర్లు) తప్ప చుక్కనీరు అదనంగా అవసరం లేదు. అంటే వీరికి ప్రాజెక్టు వ్యవసాయం ఆమడ దూరం.

ఈ చిరుధాన్యాలలో పోషక విలువలు :

| పంటలు గ్రాము | మాంసకృతులు గ్రాము | పీచు గ్రాము | ఖనిజ లవణాలు | ఇనుము | కాల్షియం |
|---|---|---|---|---|---|
| 1. సజ్జలు | 10.6 | 1.3 | 2.3 | 16.9 | 38 |
| 2. రాగులు | 7.3 | 3.6 | 2.7 | 3.9 | 344 |
| 3. కొర్రలు | 12.3 | 8 | 3.3 | 2.8 | 31 |
| 4. వరిగలు | 12.5 | 2.2 | 1.9 | 0.8 | 14 |
| 5. అరికలు | 8.3 | 9 | 2.6 | 0.5 | 27 |
| 6. సామలు | 7.7 | 7.6 | 1.5 | 9.3 | 17 |
| 7. కోడిసామలు | 11.2 | 10.1 | 4.4 | 15.2 | 11 |
| 8. వరి | 6.8 | 0.2 | 0.6 | 0.7 | 10 |
| 9. గోధుమ | 11.8 | 1.2 | 1.5 | 5.3 | 41 |

పై పట్టిక చూస్తే, వరి, గోధుమల కన్నా చిరుధాన్యాలలో కొన్ని రకాలలో 50 రెట్లు పోషక విలువలు అధికంగా వున్నాయని బోధపడుతుంది. రాగులను వరితోపోలిస్తే 30 రెట్లు ఎక్కువ కాల్షియం దొరుకుతుంది. ఐరన్ విషయంలో కొర్ర, సామలతో వరి ఏవిధంగాను పోటీ పడలేదు. ఈనాడు గుండె, చక్కెర వ్యాధి, రక్తపోటు వంటి జబ్బులున్నవారు చిరుధాన్యాలు ఆహారంగా తీసుకుంటే మంచిదని డాక్టర్లు సలహా ఇస్తున్నారంటే, వీటి ప్రాధాన్యత ఎంతో తెలుస్తుంది. దేశ జనాభాలో అత్యధికులకు ఉన్న పోషకాహారలోపానికి పరిష్కారం చిరుధాన్యాలే. పస్తాపూర్‌లో చిరుధాన్యాలు ఆహారంగా తీసుకుంటున్న ఈ వ్యవసాయ కుటుంబాల్లో ఎటువంటి అనారోగ్యాలు లేవు. రసాయనిక మందుల వాడకంవల్ల వచ్చే చర్మవ్యాధులు వీరి దరిదాపుల్లో లేవు.

పస్తాపూర్ మహిళా రైతులు వారిక్కావల్సిన విత్తనాలను ఏ కంపెనీ నుండి కొనడం లేదు. పంటరాగానే మేలైన గింజలను వేరుచేసి విత్తన బ్యాంకులు ప్రతీ ఒక్క రైతు నిల్వచేసుకుంటున్నారు. అంతేకాదు వారు పాడిపశువులు పెంచి, పశువుల పెంటను మాత్రమే తమ పొలంలో ఎరువుగా వాడతారు. ఎరువులు, పురుగుమందులు కొనడంగానీ, వినియోగించడం కాకుండా సహజమైన పశువుల పేడ, వేపనూనెలు, వర్మీకంపోస్టు వాడతారు. ఎకరంలో 15 నుండి 23 రకాల పంటలు వేయడంవలన మట్టి సారవంతమై మంచి దిగుబడి లభిస్తుంది. నీటిని పారించకపోవటంతో భూమికి సూర్యరశ్మి తగిలి సారవంతమౌతుంది.

సారంలేని భూముల్లో, క్షారభూములు, ఆమ్ల భూముల్లో ఇసక భూముల్లో, చవుడు భూముల్లో సైతం చిరుధాన్యాలు పండిస్తున్నారు. హైదరాబాద్‌కు సుమారు 100 కి.మీ. దూరంలో జహీరాబాద్ దగ్గర్లో 60 గ్రామాలకు పైగా చిరుధాన్యాలు సాగుచేసిన దళితులైన మహిళలు మిగతా భారతదేశ రైతాంగం ఆచరణలకు విరుద్ధంగా తమ భూముల్ని 20 ఏళ్ళలో రెట్టింపు చేసుకున్నారు. గత 20 సం॥లలో ఒక్క ఆత్మహత్య కూడా జరగలేదని, అలాంటి పరిస్థితులు చిరుధాన్యాలు సాగుచేసేవారికి రావని నిరూపించారు.

**పస్తాపూర్ మహిళల విజయాలు :**

విత్తనాలు నిల్వచేసుకోవడం, నేల స్వభావాన్ని బట్టి ఏ నేలలో ఏరకం పంట పండించాలో సామూహిక చర్చల ద్వారా గుర్తించడం, ఎకరంలో 15 నుంచి 23 రకాల చిరుధాన్యాలను పండించడం, నీటి ప్రాజెక్టులు లేకుండా వర్షపు నీటితో మేలైన వరి వంగడాలను తరతరాలుగా అభివృద్ధి చేస్తూ వున్నారు. భూసారాన్ని పరిరక్షించడం, జీవవైవిధ్యాన్ని కాపాడటం, పర్యావరణ పరిరక్షణ, వరి, గోధుమ కన్నా చిరుధాన్యాలతో ఆహారం తీసుకోవడం వలన ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా వుండడం, ఎరువులు, రసాయనిక ఎరువులు వాడకపోవడం, ఆహారభద్రతను సాధించడం వీరి విజయాలకు తార్కాణం. వీరి కుటుంబాల్లో పిల్లలను పెద్ద చదువులు చదివించడమే గాక సామాజిక, సామూహిక చర్చలలో భాగస్వాములు చేస్తున్నారు. మిగులు పంటను సహకార సంఘం ద్వారా అమ్మడం, లాభం పొందడం, మహిళలే నిర్వహించే రేడియో కార్యక్రమాలు, పుస్తక ప్రచురణలు మొ॥వి. వీరి కార్యక్రమాల్లో భాగం.

తృణధాన్యాలతో మాత్రమే చేసిన రొట్టెలు, సామపాయాసం, కొర్రఅన్నంతో పాటు పదిరకాల మిఠాయిలతో విందుచేసి ఐదు లేదా ఏడు నక్షత్రాల హోటళ్ళతో సమానంగా ఉందని అతిథులందరూ అభిప్రాయపడ్డారు.

**పస్తాపూర్ మహిళా రైతులు కోరుతున్న విధానపరమైన మార్పులు**

1. ప్రజాపంపిణీ వ్యవస్థలో వరి, గోధుమ కాకుండా చిరుధాన్యాలను ఇవ్వడం వలన పోషకాహార లోపం ప్రజల్లో తగ్గించవచ్చు.
2. స్థానిక ఉత్పత్తి, నిల్వసామర్థ్యం, పంపిణీ సులభమై చిరుధాన్యాలు ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగం చేయాలి.
3. పోషకాహార లోపం అధికంగా వున్న పిల్లలకు ఆహారాన్ని అందించే ఐ.సి.డి.ఎస్, మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ హస్టళ్లలో చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా అందించాలి.
4. చిరుధాన్యాల సరఫరాకు మార్కెట్‌ను అభివృద్ధి చేసి రైతులకు గిట్టుబాటు రేటు ఇచ్చి ప్రోత్సహించాలి,
5. స్థానిక పరిస్థితులకు అనువుగా వుండే పశు సంపదను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, బడ్జెట్ కేటాయించాలి.
6. వర్షధార భూములలో అధికోత్పత్తికి చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక వాటర్ షెడ్‌లను ప్రోత్సహించాలి,
7. జీవవైవిధ్యాన్ని, పర్యావరణ పరిరక్షణను, సహజ ఎరువులను వాడుతూ భూసారం కాపాడుతున్న రైతులకు నామమాత్ర వడ్డీతో అప్పులు, పంటల బీమా పథకం అమలుచేయాలి. ఋణసదుపాయంలో చిన్న రైతులకే ప్రాధాన్యత ఇవ్వాలి.
8. పరిశోధనా సంస్థలకు చిరుధాన్యాలపై చేసే పరిశోధనలో మహిళా రైతులను భాగస్వాములను చేయాలి.
9. ప్రతీ గ్రామంలో 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్య, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి.

రాష్ట్రంలో మెట్టప్రాంతాలలో వర్షదార పంటలయిన చిరుధాన్యాల ఉత్పత్తి చేయడం, నీటికొరత వున్న ప్రాంతాలలో విధ్వంసకర ఎరువులు, పురుగుమందులు కాకుండా సహజ ఎరువులతో చిరుధాన్యాల ఉత్పత్తి ద్వారా పోషకాహారం అందించాలని రైతులను కోరుతున్నారు.

అన్ని ప్రాంతాలలో విత్తన బ్యాంకులు ఏర్పాటుచేయడం, సహజ ఎరువులైన పశువుల పేడ, వర్మికంపోస్టు వాడడం, సహకార వ్యవస్థను పటిష్టం చేసి అంతర్జాతీయంగా అధిక విలువ గలిగిన చిరుధాన్యాల ఉత్పత్తిని అధికంచేసి స్వయం సమృద్ధి కలిగిన రైతులుగా నిలవాలని, ప్రజలందరికి ఆరోగ్యం ఆహార భద్రతను సాధించడం కోసం కృషి చేయాలని కోరుతున్నాం. విధానపరంగా ప్రభుత్వం దిగివచ్చేందుకు రైతులు సంఘటితం కావాలని పస్తాపూర్ మహిళలు చూపించిన మార్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలని చిన్నరైతులు, మధ్యతరగతి రైతులను లోకవిద్యజనాందోళన కోరుతోంది.

ప్రస్తుత రాజకీయ వ్యవస్థ ప్రైవేట్ పెట్టుబడికి, బహుళజాతి సంస్థలకు, కోటీశ్వరులకు ఊడిగం చేస్తుంటే, అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వైద్యులు, ఉద్యోగులు, కంపెనీలకు ఏజెంట్లుగా మొన్‌సాంటో వంటి మరింత విధ్వంసకర, అనారోగ్యానికి గురిచేసే జన్యుమార్పిడి విత్తనాల ప్రవేశాన్ని రసాయనిక ఎరువులు, పురుగుమందుల్నీ ప్రోత్సహిస్తున్నారు. పస్తాపూర్ మహిళలకున్న జ్ఞానం (విత్తనాలు, నేలల స్వభావాన్ని బట్టి విత్తడం, జీవవైవిధ్యం, పర్యావరణం) నేర్చుకుని రైతులు పాలకులను కట్టడిచేయాలని, ఆధునికత, అభివృద్ధి పేరుతో రైతుల భాగస్వామ్యం లేని విధానాలను తిరస్కరించాలని చిరుధాన్యాలని ఆహారంగా ప్రజలందరూ స్వీకరించి రోగాల బారినుంచి విముక్తి చెందాలనీ లోకవిద్యజనాందోళన మేధావుల్నీ, శాస్త్రవేత్తల్ని, సామాన్య ప్రజలతో పాటు రైతులను కోరుతోంది.- కె.జె. రామారావుతో నారాయణరావు

# వ్యవసాయ కుటుంబాల అంతర్జాతీయ సంవత్సరం -2014- అంతర్జాతీయ ఆహార వ్యవసాయ సంస్థ పిలుపు

డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 22, 2013న పస్తాపూర్‌లో వ్యవసాయ కుటుంబాల పండగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పస్తాపూర్ చుట్టుప్రక్కల గ్రామాల నుండి వ్యవసాయం చేసే 200 మంది వ్యవసాయదారులు కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 600 మంది పాల్గొన్నారు.

ముందుగా సంస్థ సంచాలకుడు డా॥పి.వి.సతీష్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ, ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ వ్యవసాయదారుల కుటుంబాల సంవత్సరంగా 2014 ను ప్రకటించిందని ఈ సందర్భంగా డి.డి.ఎస్ సభ జరుపుతోందనీ ముఖ్య అతిథులైన నార్మ్ డైరెక్టర్ డా॥ సురేంద్రలాల్ గోస్వామి, సీనియర్ శాస్త్రవేత్త, ఆర్థికవేత్త డా॥ అల్తాస్ జానయ్య, లోకవిద్య ప్రపంచం సంపాదకుడు టి. నారాయణరావు, యు.వి. రావులను, లోకజనాందోళన బృందాన్నీ, రైతు కుటుంబాలకీ ఆహ్వానం పలికారు.

ఈనాడు వ్యవసాయం గూర్చి ఎవరు చర్చ చేసినా పెద్ద పెద్ద రైతులు వారు సాధించిన విజయాల గూర్చి మాట్లాడుతారనీ, ఎంత పెద్ద రైతు అయితే అంత ముఖ్యం అన్న భావన వుందనీ, గత పాలకులు విజన్ 2020లో మహిళా రైతులు, చిన్న రైతులకు అసలే స్థానం కల్పించలేదనీ, కార్పొరేట్ వ్యవసాయం, యంత్రాలతో వ్యవసాయం చేసే దాన్ని, నేడు వ్యవసాయంగా చెపుతున్నారనీ, చిన్నరైతుల వ్యవసాయం గిట్టుబాటు కాదని చెబుతున్నారనీ శ్రీ సతీష్ విమర్శించారు.

జహీరాబాద్ మండలంలో 60 గ్రామాలలో ఒక ఎకరం, 1/2 ఎకరం నుండి 5 ఎకరాల లోపు చిరుధాన్యాలు పండించే రైతులు మెట్టభూములు, వర్షాధారంపై ఆధారపడి చిరుధాన్యాలు సాగుచేస్తూ 5000 మంది రైతులు ఆహార భద్రతను, ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణతో జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నారనీ, మనదగ్గర రైతుల ఆత్మహత్యలు లేవనీ, విత్తనాలు మనవేననీ, ఎరువులుగా పశువుల పేడ, మనమే తయారుచేసుకుంటున్నామనీ మనదగ్గర రైతులు ఒక ఎకరంలో 15 నుండి 20 రకాల పంటలు పండిస్తూ కుటుంబానికి కావల్సిన ఆహారాన్ని పప్పులు, నూనెలు మన పొలంలోనే పంటలతోనే వాడుకుంటూ మిగిలిన చిరుధాన్యాలను సహకార సంఘంలో అమ్ముతున్నామనీ విశ్లేషించారు. ప్రతీ గ్రామంలో విత్తన బ్యాంకులున్నాయనీ మిగులు విత్తనాలను సంవత్సరానికొకసారి విత్తనాల పండగ ద్వారా వూరూరా తిరిగి విత్తనాలు అమ్ముతున్నామనీ, మనకు కావలసిన ఎరువును మనమే పేడ, కంపోస్టు, వర్మీ మనమే తయారుచేసుకుంటున్నామనీ, సుశీలమ్మ - ఒక ఎకరంలో 22 రకాల పంటలు పండించిందనీ నిజమైన అర్థంలో చిన్నరైతుల పండగ మనం జరుపుకుంటున్నామనీ వివరించారు. చిన్నరైతులుంటేనే ప్రజలకు తిండి లభిస్తుందనీ మేం తింటూ ప్రజలకు తిండిపెడ్తున్నామనీ, కంపోస్టు ద్వారా భూమిని, పర్యావరణాన్ని ఆరోగ్యంగా వుంచుతున్నామనీ వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞానం మాకు అవసరంలేదనీ, మాదగ్గరే అంతావుందనీ రైతులుంటేనే ప్రజలకు తిండి లభిస్తుందనీ పర్యావరణం, జీవవైవిధ్యం కాపాడే రైతులు మనకు చాలా ముఖ్యం అని చెప్పారు.

డా॥ సురేందర్ గోస్వామి, నార్మ్ డైరెక్టర్‌తో సన్మానించబడిన వ్యవసాయ కుటుంబాలు

1. బేగారి కల్పనమ్మ, తుకారాం కుటుంబం, మల్గి గ్రామం. 5 ఎకరాలు, బావి వుంది. బర్రెలు, మేకలు, ఎడ్లు వున్నాయి. తన పొలంలో 20 రకాల పంటలు పండిస్తుంది. అన్ని రకాల జొన్నలు, నూనె గింజలు, పండిస్తుంది. 20 బండ్ల పశువుల పేడను తన పొలంలో వేస్తుంది. ఖరీఫ్, రబీ సీజన్‌లో పంటలు పండిస్తుంది. ఎవరిపై ఆధారపడకుండా తన కుటుంబం మొత్తానికి కావల్సిన ఆహారాన్ని పండిస్తూ కుటుంబ వ్యవసాయానికి ప్రాతినిధ్యం వహిస్తోంది.
2. అలిగారి గౌరమ్మ-పెంటప్ప కుటుంబం, ఇప్పపల్లి గ్రామం. 5 ఎకరాలుంది. 15 రకాల పంటలు పండిస్తుంది. అన్నిరకాల పప్పులు, నూనెగింజలు పండిస్తుంది. విత్తనాలు దాచుకొని ఇతరులకు కూడా అమ్ముతారు. కంపోస్టు గుంతల ద్వారా కంపోస్టును ఉపయోగిస్తారు.
3. నాయకిని మంగమ్మ - మొగులప్ప కుటుంబం, బిడకన్నె గ్రామం 10 ఎకరాలు, 20 ఆవులు, 4 బర్రెలు, మేకలున్నాయి. 15 రకాల పంటలు, 40 బండ్లు పశువుల ఎరువు పొలంలో వేస్తారు. విత్తనాలు దాచుకుంటూ, పిల్లలతో కుటుంబ వ్యవసాయం చేస్తూ ఆహార సార్వభౌమత్వానికి గొప్ప ఉదాహరణగా నిల్చారు.

ప్రొ॥ అల్తాస్ జానయ్య గారితో సన్మానించబడిన కుటుంబాలు

1. బేగారి తుల్జమ్మ - లక్ష్మప్ప కుటుంబం - పస్తాపూర్ గ్రామం - గతంలో జీతం వుండేది. గత 5 సం॥రాలుగా భూమిని కౌలుకు చేస్తూ, భూమికొని నేడు 12 ఎకరాలు భర్త, కొడుకు, కోడలుతో కలిసి వ్యవసాయం చేస్తూ పప్పులు, నూనెగింజలు, జొన్నలు పండిస్తున్నారు. ఎడ్లు, బర్రెలు, మేకలు 30 వరకు వున్నాయి. ఎవరిపై ఆధారపడకుండా కుటుంబ వ్యవసాయానికి ప్రతినిధిగా వున్నారు.
2. జంజోర్ తుల్జమ్మ - మనెప్ప కుటుంబం - ఖాసింపూర్ గ్రామం - 2 ఎకరాలు పొలం వుంది. 7 ఎకరాలు కౌలుకు తీసుకుని భర్త, కొడుకు, కోడలుతో కలిసి కుటుంబ వ్యవసాయంచేస్తుంది. ఎడ్లు,ఆవులు, బర్రెలు మేకలున్నాయి.
3. నదిమిదొడ్డి సునీత - సీమోను కుటుంబం - ఎల్గెయ్ గ్రామం, 4 ఎకరాలు, ఎడ్లు, ఆవులు, మేకలున్నాయి. 18 రకాల పంటలు, పప్పులు, నూనెగింజలు పండిస్తున్నారు.

వీరందరికి నేతవస్త్రాలతో పాటు జ్ఞాపికలను బహుకరించడం జరిగింది.

**సంఘీభావ సందేశాలు**

సుశీలమ్మ రైతు, రాయిపల్లి గ్రామం మాట్లాడుతూ వాననీటిపై ఆధారపడి నాకున్న 2 ఎకరాలలో అనేక రకాల పంటలు కలిపి పండిస్తూ అందరూ కలిసి ఐక్యంగా వ్యవసాయం చేస్తున్నాం. నా ఇద్దరు కొడుకులు కాలేజీలో చదువుతున్నారు. సంఘం సహకారంతో విత్తనాలు కాపాడుకుంటూ వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు.

చంద్రమ్మ, బిడగన్నెగ్రామం మాట్లాడుతూ సంఘం వచ్చినప్పటి నుండి నా బీడుపొలంలో రకరకాల పంటలూ పండిస్తున్నాం. విత్తనాలు తయారుచేసి అందరికి ఇస్తాం. భూమికి మంచి చేసాం. చిరుధాన్యాల వ్యవసాయంతో 20 ఎకరాల భూమి సంపాదించాను. ఈ వ్యవసాయం మాత్రం నేను వదిలిపెట్టను అన్నారు.

**యు.వి.రావు రైతు జహీరాబాద్** : ఈనాడు తినే ఆహారం, కూరలు ఎరువులు, పురుగుమందులతో విషాహారం తింటున్నాం. దీనికి భిన్నంగా ఈనాడు మీనుండి చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను. నావంతుగా మీకు అన్ని రకాల సహకారం అందిస్తాను అన్నారు.

**నారాయణరావు** : లోకవిద్య సంపాదకులు మాట్లాడుతూ సోంపేట భూతల్లి పండగలో, మొన్‌సాంటో జన్యు విత్తనాలకు వ్యతిరేకంగా ఇక్రిసాట్ దగ్గర ప్రదర్శనలో మీతో పాటు పాల్గొన్నాం. ఈనాడు మీరు చెప్పిన విషయాలు దేశంలో ఇతరులకు అందించడానికి మా పత్రిక ద్వారా వారదిగా పనిచేస్తాం. పెట్రోలు, డీజల్ నిల్వలు అయిపోతే పట్టణాల్లో ప్రజలు బతకలేరు. రిజర్వ్‌బ్యాంక్ నోట్లు చెల్లవు అంటే పరిశ్రమల వారు దెబ్బతింటారు. భూమిని నమ్ముకున్న రైతుకేం కాదు. పప్పుధాన్యాలు పండించి ఎవరి దయాదాక్షిణ్యాలేకుండా తలెత్తుకు తిరుగుతున్నారు. ఈ విషయాలు ప్రపంచానికి చెప్తాం.

లోకవిద్య జనాందోళన 8 రాష్ట్రలలో పనిచేస్తోంది. వర్షాదార వ్యవసాయం చేస్తున్న మీయొక్క జ్ఞానాన్ని వారికి, వారిజ్ఞానాన్ని మీకు అందిస్తాం. మీ కార్యకలాపాల నివేదికలను మా పత్రికకు పంపండి అని కోరారు.

**ప్రొ॥ అల్తాస్ జానయ్య** : కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా డి.డి.యస్ చేస్తున్న కృషి గురించి చాలాసార్లు విన్నాను. ఈనాడు ప్రత్యక్షంగా వచ్చి పాల్గొనడం ద్వారా చాలా నేర్చుకొన్నాను. ఇలాంటి సంస్థలు కొన్నివేలు వస్తే గాని దేశాన్ని రక్షించడం సాధ్యం కాదు.

మనదేశంలో మూల సంపద, సహజసంపదకు ముప్పు వుంది. విదేశీ బహుళజాతి సంస్థలు మన విత్తనాలను కాజేసి మనపై ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారు. మన దేశంలో వున్నన్ని విత్తనాలు రకాలు ప్రపంచంలో ఏదేశంలో లేవు. దీనికి ప్రధానంగా సన్న చిన్నకారు రైతులు ఆంధ్రప్రదేశ్‌లో 1 కోటి 30 లక్షల రైతులలో 1 కోటి 10 లక్షల రైతులు 1-2 ఎకరాల లోపు రైతులే. మన సమస్య అల్లా ఈ మూల సంపద, జ్ఞానంను ఎలా కాపాడుకోవాలి అనేదే. చైనాలో ఎక్కువమంది 1-5 ఎకరాల లోపు రైతులు 5,6 రకాల పంటలు పండిస్తున్నారు. వియత్నాంలో చిన్న రైతులున్నారు. బహుళజాతి సంస్థలు రహస్య ఏజెండాతో ఎక్కడైతే పనిచేస్తున్నాయో అక్కడే సమస్యలున్నాయి. వారి అవాస్తవ, తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మన విత్తన రకాలు, మూల సంపదను రక్షించుకుని దేశాన్ని కాపాడుకోవాలి.

డా॥ సురేందర్‌లాల్ గోస్వామి; నార్మ్‌డైరెక్టర్ మాట్లాడుతూ ఇండియాలో వ్యవసాయం జీవన విధానంగా వుంది. బ్రిటీష్ వారు ఈ దేశంలో వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చేశారు. వారి కంపెనీలకు అవసరమయిన వాటిని పండించేందుకు మన సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను సర్వనాశనం చేశారు.

స్వాతంత్ర్యానంతరం దేశంలో శాస్త్రజ్ఞులు, రైతులు కష్టపడి ప్రపంచంలో 2వ పెద్ద ఆహార ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం వుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు ఇంకా ఉత్పత్తి అధికం చేయాల్సి వుంది. 2030 నాటికి 300 కోట్ల మిలియన్ల టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి కావాల్సి వుంది. విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందుల వాడకంతో పర్యావరణం, భూసారం నాశనం అయింది. ఈనాడు మనదేశంలో కాన్సర్ రోగులు పెరుగుతున్నారు. ప్రపంచంలో ఏదేశంలోనూ లేని బహుళపంటల విధానం మనదేశంలో వుంది. సాంప్రదాయ విజ్ఞానం జోడించి మీరు చేస్తున్న చిరుధాన్యాల సాగు ద్వారా నాకు చాలా జ్ఞానోదయమైంది. మా శిక్షణ కాలేజి నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలను మీదగ్గరకు పంపి సాంప్రదాయ విజ్ఞానం నేర్చుకోమని చెప్తాను. తద్వారా ఇతర ప్రాంతాలలో మీ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఆహార భద్రత సాధించేందుకు నావంతు కృషి చేస్తాను అన్నారు.

అంతర్జాతీయ కుటుంబ వ్యవసాయ పండగకు ఆహ్వానించి అనేక విషయాలు నేర్చుకునే అవకాశం కల్పించిన డా. సతీష్ గారికి, డి.డి.ఎస్‌కు కృతజ్ఞతలు చెప్పి ఉపసంచాలకులు జయప్ప వందన సమర్పణతో సభ ముగిసింది.

సభానంతరం చిరుధాన్యాల విందుతో ఆహ్వానితులకు 20 రకాల వంటలు జొన్నరొట్టెలు, సామపాయసం, రాగి, జొన్న, లడ్డూలు, వడ్డించారు. జహీరాబాద్‌లోని ఎత్నిక్ హోటల్‌లో చిరుధాన్యాల వంటలతో, విందుతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

**- లోకవిద్యప్రతినిధి**

# మధ్యప్రదేశ్‌లో బైతుల్‌జిల్లా ముల్తాయ్‌లో జనవరి 10-12, 2014న లోకవిద్యజనాందోళన సదస్సు

1998లో మధ్యప్రదేశ్‌లోని బైతుల్ జిల్లా ముల్తాయ్‌లో 3 సం॥రాలుగా కరువు పరిస్థితులలో పంట నష్టం చెల్లించాలని ఆందోళన చేసిన రైతులపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం పాశవికంగా కాల్పులు జరిపి 24 మంది రైతుల్ని కాల్చిచంపారు. 150 మంది గాయపడ్డారు. అనేకమంది పై కేసులు పెట్టారు. కిసాన్ సంఘర్ష సమితి నాయకులు డా. సునీలం, ప్రహ్లాద్, శేషారావులకు 2012 అక్టోబర్‌లో యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. న్యాయ పోరాటంలో వారు బెయిల్ పై బయటకు వచ్చారు. ప్రతీ సం॥ జనవరి 12న అమరవీరుల స్మారక దినం జరుపుతారు. ఈ సం॥ లోకవిద్యజనాందోళన సదస్సు నిర్వహించమని డా. సునీలం ఆహ్వానంతో ముల్తాయ్‌లో సదస్సు నిర్వహిస్తున్నాం.

మారుతున్న రాజకీయ పరిస్థితిలో లోకవిద్యజనాందోళన సంస్థాగత నిర్మాణం - లోకవిద్యజనాందోళన ప్రాధాన్యత గూర్చి దేశవ్యాప్తంగా రైతుల, ఆదివాసి పోరాటాలను సమన్వయం చేయడం వాటి మధ్య సంబంధాలు ఏర్పరచడం, చిన్న వర్తకులు, స్త్రీలు మరియు చేనేత వృత్తులవారు, అసంఘటితరంగంలో కార్మికుల సమస్యలపై చర్చలు జరుగుతాయి.

10-01-2014 లోకవిద్య సత్సంగ్ - ముల్తాయ్ డిక్లరేషన్ రూపొందించడం

11-01-2014 ఉదయం 10-00 గం॥ల నుండి 3.00 గం॥ల వరకు

1) రైతాంగ పోరాటాలు మరియు నూతన ప్రపంచ ఆవశ్యకత

2) లోకవిద్య జ్ఞానం దృక్పథం-వివిధ రంగాల ప్రజాపోరాటాలు మరియు సమన్వయం గూర్చి

3) లోకవిద్య తాత్వికత-మారుతున్న రాజకీయాలు

4) ముల్తాయ్ డిక్లరేషన్ పై బహిరంగ చర్చ - సమ్మతి

సాయంత్రం గం॥ 3.30 ని॥లకు దక్షిణాసియా సోషల్‌ఫోరమ్ మార్చి 1-5 లక్నోపై జరిపే సన్నాహక సమావేశం.

12-01-2014 రైతాంగ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ప్రదర్శన, ముల్తాయ్ డిక్లరేషన్ ప్రకటన.

సమావేశానికి వచ్చేవారు ఈ క్రింది వారికి సమాచారం ఇవ్వగలరు.

ముల్తాయ్ బైతుల్‌కు 60 కి.మీ., నాగపూర్ నుండి 125 కి.మీ. దూరం వుంటుంది.

**డా॥ సునీలం - 09425109770,**
**జగదీష్ జాడ్కే - 09179124860**

# ఈ అభివృద్ధి నమూనాపై తిరగబడమని శాస్త్రం చెబుతోంది

అది 2012 డిశంబర్. ఏటా శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ సమావేశాలలో పాల్గొనేందుకు వచ్చిన 24000 మంది భూ, ఖగోళ శాస్త్రవేత్తలతో పాటుగా బ్రాడ్ వెర్నర్ అనే సంక్లిష్ట వ్యవస్థల పరిశోధకుడు కూడా వచ్చారు. ఆ సమావేశాలకు నక్షత్రాల నడిమి అంతరిక్ష మార్గంలో కొత్త మైలురాయిని వివరించిన నాసా వాయేజర్ ప్రాజెక్టుకు చెందిన ఎడ్‌స్టోన్ నుండి, సముద్ర లోతుల్లో జలాంతర్గముల సాహస కృత్యాలు వర్ణించిన సినీ దర్శకుడు జేమ్స్ కేమరూన్ వంటి మహామహులు వచ్చారు.

కానీ అంతమందిలో వెర్నర్ ఇచ్చిన ఉపన్యాసం కలకలం రేపింది. "ఈ భూమి అంతం కాబోతుందా" అనే ప్రధాన శీర్షికతో ఉన్న ఉపన్యాసం అది.

శాస్త్రవేత్తలూ, నిపుణులూ ఏమంటున్నారో క్లైన్ మాటల్లో "విపత్కర స్థితి నివారణకు ఇంకా సమయం ఉంది. కానీ ఇప్పుడు నిర్మితమయిన పెట్టుబడిదారీ చట్రంలో మాత్రం కాదు. మన నియమాలను మార్చుకునేందుకు ఇది ఒక మంచి వాదన కావచ్చు"

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాన్‌డీగో సభా స్థలి ముందు నిలబడి తన సంక్లిష్ట వ్యవస్థల సిద్ధాంతపు నూతన కంప్యూటర్ నమూనాతో సమాధానాలిచ్చాడు. వ్యవస్థ సరిహద్దులు, చొరబాటులు, దురాక్రమణలు, విభజనలు, ఆకర్షణలు వంటి అనేక సంక్లిష్ట విషయాలను మనకు వివరించాడు. అంతిమంగా ఒక విషయం మాత్రం స్పష్టం. పెట్టుబడిదారీ విధానం ద్వారా మన వనరులు శీఘ్రంగా, సులభంగా హద్దులు లేకుండా తరిగి ప్రతిగా భూమానవ సంబంధాలను అనిశ్చితికి గురిచేస్తున్నాయి."మనం చెరచబడ్డామా?" అని ఒక విలేఖరి నొక్కివక్కాణించిన ప్రశ్నకు "ఇంచుమించుగా" అని సమాధానం ఇచ్చాడు.

కానీ ఈ నమూనాలో ఒక గతిశీలత మనకు కొంచెం ఆశ కల్పిస్తుంది. వెర్నర్ దానిని "ప్రతిఘటనగా" చెబుతాడు. అవి : పెట్టుబడిదారీ సంస్కృతిలో ఇమడని కొన్ని గతిశీలతను ఎంచుకున్న చిన్న ప్రజా సమూహాలు లేక ప్రజా ఉద్యమాలు. ఆయన ఉపన్యాసం ప్రకారం కొంతమంది విశిష్ట వ్యక్తులూ, కార్మికులూ, ప్రజానాయకులూ ఇతర ఉద్యమ సమూహాలూ చేసే పర్యావరణ దిశ కార్యచరణ, ఆధిపత్య సంస్కృతికి బయట జరిగే నిరసనలూ, విధ్వంసాలూ, అడ్డగింపులూ వంటి ప్రతిఘటనలు ఈ కోవలోకి వస్తాయి.

శాస్త్రీయ సమాజం ఎన్నడూ రాజకీయ ప్రతిఘటనకోసం గానీ, విధ్వంసంకోసం గానీ లేక నేరుగా కార్యచరణకు గానీ పిలుపు నివ్వదు. అలా పిలుపునివ్వాలని కూడా వెర్నర్ అనడం లేదు. వెర్నర్ గమనించిన దేమిటంటే పౌర హక్కుల ఉద్యమాలూ, నిర్మూలనోద్యమాలూ, వాల్‌స్ట్రీట్ ఆక్రమణల దిశగా జరిగే ప్రజాపోరాటం వలన ఘర్షణతో నియంత్రణ కోల్పోయిన ఆర్థిక వ్యవస్థను నెమ్మదింప చేస్తున్నది. ఒక ఆధిపత్య సంస్కృతి ఎలా పరిణమిస్తుందన్న విషయం మీద ఇంతకు పూర్వం జరిగిన సాంఘిక ఉద్యమాలు ఒక అవగాహన కల్పిస్తాయి. కాబట్టి మనం "భూమి భవిత, పర్యావరణంతో మన అనుబంధం యొక్క భవిష్యత్తును గురించి ఆలోచిస్తే ఈ వ్యతిరేకతలు ఆ గతిశీలతలో భాగంగా అంగీకరించవలసి వస్తుంది. దీనిని ఒక అభిప్రాయంగా మాత్రమే కాకుండా ఒక "నిజమయిన భూభౌతిక సమస్య" గా తీసుకోమని వెర్నర్ వాదిస్తాడు.

అనేకమంది శాస్త్రవేత్తలు వారి పరిశోధనా ఫలితాలతో కదిలి నివారణ చర్యలకోసం వీధులలోకి వచ్చారు. భౌతిక వేత్తలూ, ఖగోళవేత్తలూ, వైద్యనిపుణులూ ఇంకా జీవశాస్త్ర వేత్తలూ అణ్వాయుధాలకూ, అణుశక్తికీ, యుద్ధానికీ, రసాయనిక కాలుష్యానికీ వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలను ముందుండి నడిపించారు. 2012 నవంబర్‌లో నేచర్ పత్రికలో ప్రచురితమయిన ఒక వ్యాసంలో జెరెమి గ్రాంతమ్ అనే పర్యావరణ పరోపకారి, పెట్టుబడిదారుడు "శాస్త్రవేత్తలందరూ ఇటువంటి సంప్రదాయంలో భాగస్వాములు కావాలనీ, ఇంకా అవసరమైతే నిర్బంధానికి కూడా వెనుకాడ వద్దనీ"అంటాడు. ఎందుకంటే "వాతావరణ మార్పనేది కేవలం మన జీవిత సమస్య మాత్రమేకాదు జాతుల మనుగడ సమస్యకూడా గనుక".

కొంతమంది శాస్త్రవేత్తలను ఒప్పించాల్సిన అవసరంలేదు. ఆధునిక వాతావరణ శాస్త్రానికి ఆరాధ్యుడయిన జేమ్స్ హాన్సెన్ ఒక నిబద్ధత కలిగిన ఉద్యమకారుడు, కొండలమీద జరిగే బొగ్గుగనుల తవ్వకాలు, ఇసుక తారుల పైపులైన్‌కు వ్యతిరేకంగా ఉద్యమించి అరడజను సార్లుపైగా నిర్బంధానికి గురయ్యాడు (వీటికోసం మరింత సమయాన్ని వెచ్చించేందుకు, ఆయన నాసాలోని తన ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు!) రెండేళ్ళక్రితం తార్‌సాండ్ పైపులైన్‌కి వ్యతిరేకంగా వైట్ హౌస్ బయట జరిగిన ప్రజా ఉద్యమంలో నేను నిర్బంధానికి గురయ్యినప్పుడు, అక్కడ ఆ రోజు సంకెళ్ళతో బంధింపబడిన 166 మందిలో ఒకరు "జేసన్ బాక్స్" అనే హిమఫలకాల శాస్త్రవేత్త. ఆయన కరిగే గ్రీన్‌లాండ్ హిమఫలకాల విషయంలో ప్రఖ్యాత నిపుణుడు.

"నేను వెళ్ళి ఉండకపోతే నాఆత్మ గౌరవాన్ని నేను కాపాడుకోలేక పోయేవాడిని. కేవలం ఓటువేయడం మాత్రమే ఈ విషయంలో సరిపోదు నేనొక పౌరుడిని అవ్వాల్సిన అవసరం ఉంది" అన్నాడారోజు జేసన్‌బాక్స్.

ఇది అభినందించవలసిన విషయమే, కానీ వెర్నర్ తన నమూనా ద్వారా చేస్తున్నది భిన్నమయినది. తన పరిశోధన ఏదైనా ఒక ప్రత్యేక విధానానికి వ్యతిరేకంగా తనని నడిపించిందని అతను అనడంలేదు. మన ఆర్థిక నమూనా మొత్తంగా మన పర్యావరణ సమతుల్యతకు ప్రమాదకరంగా మారిందనీ, ఇంకా ఈ విపత్కర స్థితిని నిరోధించాలంటే ఈ ఆర్థిక నమూనా ను ప్రజా ఉద్యమాల ద్వారా వత్తిడికి గురిచేసి ప్రతిఘటించడమే మానవాళి ముందున్న సర్వోత్కృష్ట సాధనమనీ వెర్నర్ అంటాడు.

చాలా బరువైన విషయం. అతను ఏకాకి కాడు. అస్థిరత్వానికి గురయ్యే ప్రకృతి వ్యవస్థల మీద, ప్రత్యేకించి వాతావరణ వ్యవస్థ మీద పరిశోధన చేసే శాస్త్రవేత్తల సమూహంలో (చిన్నదైనాకాని పెరుగుతున్న శక్తిలో) వెర్నర్ కూడా ఒకరు. ఆ పరిశోధన వారిని ఒకే విధమయిన పరివర్తనా, ఇంకా విప్లవాత్మక నిర్ణయాల దిశగా నడిపిస్తున్నది. గదిలో కూర్చుని ప్రస్తుత ఆర్థిక వ్యవస్థని కూలదోసి ఇటలీ ఫించను దారులు ఇళ్ళలో ఉరివేసుకొని చనిపోవాల్సిన ఆగస్ట్యాన్ని తగ్గించాలని కలలుగనే విప్లవకారులకు ఇది ప్రత్యేకమైన ఆసక్తిని కలిగిస్తుంది. ఎందుకంటే దుర్మార్గపు వ్యవస్థను ఒక నూతన వ్యవస్థ ఆవిర్భావంకోసం పాతరపెట్టడం కేవలం ఒక సెద్ధాంతిక ప్రాధాన్యత మాత్రమే కాదు జాతుల ఉనికికి అవసరెం.

ఈ నూతన శాస్త్రీయ విప్లవకారులలో ముందున్న వాడు బ్రిటన్ అగ్ర శ్రేణి వాతావరణ నిపుణుడు కెవిన్ ఆండర్సన్. అతను బ్రిటన్‌లో ప్రధాన పరిశోధన కేంద్రంగా ఎదిగిన టిండాల్ వాతావరణ మార్పు పరిశోధనా కేంద్రంలో డిప్యూటి డైరెక్టర్. అంతర్జాతీయ అభివృద్ధి కార్యాలయం నుండి మాంచెస్టర్ నగర కౌన్సిల్ వరకూ చెందిన రాజకీయ వేత్తలకూ, ఆర్థిక వేత్తలకూ, ప్రచారకులలకూ ఒక దశాబ్దకాలం పైగా అతడు అధునాతన వాతావరణ శాస్త్ర అంతర్భావాలను ఓపికగా విశదీకరించాడు. స్పష్టమయిన, సులభమైన భాషలో అత్యధిక ప్రభుత్వాలు సంక్షోభాన్ని తప్పించుకోవడానికి ఎంచుకున్న భూతాపం యొక్క పెంపును $2^{0}C$ కంటే తక్కువగా ఉంచే లక్ష్యాన్ని సాధ్యం చేసుకోవడానికి అవసరమైన స్థాయిలో ఉద్గారాలను తగ్గించుకునేందుకు నిర్దిష్ఠ విధి విధానాన్ని ముందుంచుతున్నాడు.

"లాభార్జన, వృద్ధి ధ్యేయంగా యధావిధి వ్యాపారం జీవరాశి మనుగడను అస్థిరత్వానికి గురిచేస్తున్నదన్న నిజం ఇక ఎంతమాత్రము పత్రికలలో చదువుకునే సామాన్య విషయంకాదు - తొలి గుర్తులు మన కళ్ళ ముందు సాక్షాత్కారిస్తున్నాయి".

ఆండర్సన్‌కు చెందిన ఇటీవలి పరిశోధనా పత్రాలు కానీ, దృశ్యమాలికలు కానీ ప్రమాదాన్ని మరింతగా శంకిస్తున్నాయి. "వాతావరణ మార్పులు ప్రమాద పరిధికి మించి పోతున్నాయి" అనే శీర్షికతో వచ్చిన పత్రంలో సురక్షితమయిన ఉష్ణోగ్రతా స్థాయిలు అతివేగంగా అదృశ్యమవుతున్నాయని అంటాడు.

టిండాల్ కేంద్రంలో పనిచేసే తన సహోద్యోగి వాతావరణ ఉపశమన నిపుణురాలైన అలైస్ బ్రౌస్‌తో కలిసి అండర్సన్, రాజకీయ స్థబ్దత, బలహీనమైన వాతావరణ విధానాల వలన మనం చాలా సమయాన్ని కోల్పోతుండగా, మొత్తం మీద భౌగోళిక కర్బన వినియోగం, ఉద్గారాలు పెరుగుతూ వచ్చాయి. దీనివలన జిడిపి వృద్ధి ప్రాథమికతను సవాలు చేసే తీవ్ర స్థాయి కోతలు ఎదుర్కో వలసి వస్తున్నదంటారు.

1990లో ఉన్న ఉద్గారాల స్థాయిలో 80 శాతం కోతను 2050 సంవత్సరం నాటికి సాధించాలన్న దీర్ఘకాలిక లక్ష్యం ఒక రాజకీయ ఎత్తుగడే కానీ సైద్ధాంతిక పునాది ఉన్నదికాదంటారు వారిద్దరూ. ఎందుకంటే వాతావరణ ప్రభావం ఇటీవలకాలంలో మనం వెలువరించిన ఉద్గారాల వల్లేకాదు, గతంలో సంచితమవుతూ వచ్చిన ఉద్గారాల వలన కూడా వస్తుంది. అందుకనే మనం వీలైనంత త్వరగా కర్బన వినియోగ నియంత్రణ చేయాలి గాని ఎప్పుడో మూడున్నర దశాబ్దాల తరువాత లక్ష్యంమీద దృష్టిసారిస్తే మన ఉద్గార స్థాయిలు రాబోవు సంవత్సరాలలో మరింత పెరిగిపోయి $2^{0}C$ పరిమితికి అనుకూలమెన 'కార్బన్ బడ్జెట్' వాడేసుకుని యీ శతాబ్దంలోనే తరువాత మనం ఒక అసాధ్యమయిన స్థితిలోకి నెట్టబడతాం.

అందుకనే ఆండర్సన్, బౌస్ వాదించేదేమిటంటే అభివృద్ధి చెందిన దేశాలు కనుక భూతాపాన్ని $2^{0}C$ లోపల ఉంచే లక్ష్యం యొక్క ఒడంబడికను తీవ్రంగా తీసుకున్నట్లయితే, ఆ తగ్గింపులు సమానత్వ సిద్ధాంతాన్ని గౌరవించే విధంగా ఉండాలంటే ఆదిశగా చర్యలు మరింత తొందరగా, మరింత లోతుగా ఉండాలి. (నిజానికి రెండు శతాబ్దాలు పైగా వాతావరణంలో కర్బనాన్ని, ఎగజిమ్ముతూ వచ్చిన దేశాలు కోత విధించడంలో కోట్లమంది ప్రజలకు విద్యుత్తు సౌకర్యాన్ని ఇవ్వలేని దేశాలకంటే ముందుండాలి)

ఒకవేళ $2^{0}C$ లోపు ఉష్ణోగ్రత పెంపు లక్ష్యంలో యాభైశాతం అందుకోవాలన్నా (అటువంటిదేమయిన ఉంటే అది వాతావరణాన్ని చాలా తీవ్రంగా నష్ట పరుస్తుందని వారివాదన) పారిశ్రామిక దేశాలు వాటి గృహ హరిత వాయు ఉద్గారాలను సంవత్సరానికి 10 శాతం చొప్పున తగ్గించేందుకు సిద్ధపడాలి, అదికూడా వెంటనే. ఆండర్సన్, బౌస్ ఇంకాస్త ముందుకెళ్ళి, పెద్ద హరిత సముదాయాలు సమర్ధించే ప్రస్తుతమున్న సరళమయిన కర్బన ధరలూ, హరిత సాంకేతికత పరిష్కారాలతో ఈ లక్ష్యాన్ని సాధించలేమని అంటారు. బొగ్గుతో ఆర్థిక వ్యవస్థని శక్తిమంతం చేస్తున్న నాటి నుండి, ప్రతి ఏటా 10శాతం ఉద్గారాల కోత అనేది మన ఊహకందని విషయం. "నిజానికి చరిత్రలో చూసినట్లయితే సంవత్సరానికి 1 శాతానికి మించిన కోతలన్నీ ఆర్థిక మాంద్యంతోకాని సంక్షోభంతో కాని ముడిపడిఉన్నాయి" అని నికోలస్ స్టెర్న్ అనే ఆర్థికవేత్త 2006లో బ్రిటీష్ ప్రభుత్వానికిచ్చిన నివేదికలో చెబుతాడు.

సోవియట్ యూనియన్ పడిపోయినప్పుడు కూడా తగ్గింపులు ఇంతకాలం, ఇంత గాఢంగా లేవు. (పూర్వ సోవియట్ దేశాలు సరాసరిగా సంవత్సరానికి 5 శాతం చొప్పున ఉద్గారాల క్షీణతను పదేళ్ళ కాల పరిధిలో పొందాయి). 2008లో వాల్‌స్ట్రీట్ కుప్పకూలినప్పుడు కూడా అది జరగలేదు. (2008, 2009లో సంపన్న దేశాల ఉద్గారాలు 7శాతం మేర క్షీణించాయి, కానీ 2010లో యధాస్థాయి దిశగా ఎగిశాయి. ఇంకా చైనా భారత్ వంటి దేశాల ఉద్గారాలు పెరుగుతూనే ఉన్నాయి) ఒక్క 1929లో జరిగిన గొప్ప మార్కెట్ పతనం తరువాతనే ఉద్గారాలు సంవత్సరానికి 10 శాతంకంటే ఎక్కువగా కొన్ని సంవత్సరాలు పాటు తగ్గినట్లుగా కార్బన్‌డయాక్సైడ్ సమాచార విశ్లేషణ కేంద్రం యొక్క చారిత్రక నివేదిక చెబుతుంది. కాని అది ఆధునిక యుగంలో జరిగిన అత్యంత ఘోరమైన ఆర్థిక సంక్షోభం.

మనం శాస్త్రీయ పునాదికలిగిన ఉద్గారితా లక్ష్యాలను అందుకుంటూనే ఇటువంటి హత్యకాండని నివారించాలనుకొంటే, కర్బన వినియోగ తగ్గింపును మరింత జాగురూకతతో ఆండర్సన్, బౌస్ వర్ణించిన విధంగా అమెరికా, యూరప్ ఇతర సంపన్న దేశాలు సమూలంగా,శీఘ్రంగా ఋణాత్మక వృద్ధి వ్యూహాల ద్వారా సాధ్యం చేసుకోవాలి. అది సరే కాని, మనకు మానవ జీవావరణ పరిణామాలతో సంబంధం లేకుండా స్థూల గృహ ఉత్పత్తి (జిడిపి) వృద్ధి ఆరాధ్యమెన ఆర్థిక వ్యవస్థా, అందులో అన్నిటి పట్లా బాధ్యతలు విడిచిన నయా ఉదార రాజకీయ వర్గమూ లేనపుడే సాధ్యం.

కాబట్టి అండర్సన్, బ్రౌస్ నిజానికి చెప్పేదేమిటంటే తాప నివారణకు ఇంకా సమయ మున్నప్పటికీ అది ఇప్పుడు మనమున్న పెట్టుబడిదారి చట్రంలో మటుకు జరగదు. అదే మనకున్న ఉత్తమ వాదన.

2012లో ప్రముఖ సెన్సు పత్రిక 'నేచర్ క్లైమేట్ ఛేంజ్' లో కనిపించిన తమ వ్యాసంలో అండర్సన్, బౌస్‌లూ సహచర శాస్త్రవేత్తలూ వాతావరణ మార్పు మానవజాతి నుండి ఎలాటి మార్పులు కోరుతుందో స్పష్ట పరచే విషయంలో విఫలులవడంపె వివాదానికి పిలుపునిచ్చారు. యీ విషయంపై వారిని ఉదహరించడం అవశ్యం.

"ఉద్గారత దృశ్యాన్ని నిర్మించేటప్పుడు శాస్త్రవేత్తలు వారి విశ్లేషణా ప్రభావ ఫలితాలను పలుమార్లు, కఠినంగా తక్కువచేసి చూపుతున్నారు. $2^{0}C$ ఉష్ణోగ్రత పెరుగుదల తప్పించుకునే విషయంలో, "అసాధ్య"మయిన విషయాలని "కష్టసాధ్యమయినా చేయగలిగే" వాటిలాగా, "అత్యవసర, సమూల" విషయాలను కేవలం "ఒక సవాలు"గా మాత్రమే మార్చి పెద్ద పెద్ద ఆర్థికవేత్తలను సంతృప్తిపరిచేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు ఆర్థిక వేత్తలు నిర్ణయించిన ఉద్గారాల యొక్క గరిష్ట తగ్గింపు రేటు దాటిపోవడాన్ని నివారించడానికి - అసాధ్యమయిన అకాల గరిష్ట ఉద్గారాలుఊహించుకుని, వాటితో బాటు గొప్ప సాంకేతికతా, తక్కువ కర్బన నిర్మాణాల మోహరింపు వేగం గురించిన డొల్ల అవగాహనలు కూడా కల్పిస్తున్నారు. మరింతగా కలచివేసే విధంగా, ఉద్గారాల బడ్జెట్ తగ్గుతున్నకొద్దీ ఆర్థికవేత్తల ఆదేశాలు ప్రశ్నార్ధకం కాకుండా వుంచేందుకు భూసాంకేతికతను మరింతగా ప్రతిపాదిస్తున్నారు.

ఇంకోవిధంగా చెప్పాలంటే నయా ఉదార ఆర్థిక వర్గాలలో సబబుగా కనబడటానికి - శాస్త్రవేత్తలు వారి పరిశోధనా ఫలితాల అంతర్భావాన్ని నాటకీయంగా తగ్గించి చూపుతున్నారు. అండర్సన్ మరింత మోటుగా ఉండటానికి ఇష్టపడుతూ, "నావ క్రమ మార్పు పై పయనించింది" అని రాస్తాడు "బహుశ 1992లో జరిగిన

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. A.P.- 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. A.P.-500 060.

RNI Regd. No. APBIL/2012/50668 Postal Regn. No. HSE/677/2013-2015



# ہندوستان کی عوام اور اسکی گربت ۱۳

ہند سماج میں گربت ، بروجگاری اور نابرابری کی وجہ کویی مجحب نہیں ہے . ہند سماج میں بسے الگ الگ مجحب کے لوگ ایک دوسرے کے دشمن نہیں ہیں . پھر مجحب کو لیکر سیاستدان جانتا کے ساتھ سیاست کیوں کرتے ہیں ؟ ایسی سیاست مجحب کے ٹھیکیدار بھی کرتے اہے ہیں . یہ سب آپس میں ملکر ایک ساجش عوام کے خلاف چلا رہے ہیں جسکا صرف ایک ہی ارادھا ہے اور وہ ہے عوام کو اصلی مددھوں سے بھٹکایعے رکھنا . ہند سماج میں لگاتار بیروجگاری اور گربت کیوں بڑتی جا رہی ہے ؟ ان وضاحتوں کو سمجھنا ضروری ہے جو گربت اور بیروجگاری کے لئے جمیدار ہے.

ہندوستان کی لگبگ ۱۰۰ کروڈ آبادی کسانوں ، کاریگروں ، چھوٹے دکانداروں ،پیشیور لوگوں ، مچھواروں، ادیوسیوں، عادی کی ہے. ان سب کے پاس اپنا اپنا علم ہے جسکے اعتبار پے یہ اجتدار زندگی جینے کی کابلیت رکھتے ہیں . انکی اپنی کسم کی ودھیا ہے جو انہونے کسی بڑے یا بڑے مدرسے میں حاصل نہیں کی ہے ، بلکہ اپنی ما – باپ ، گرو ، یا پھر بجرگوں سے حاصل کی ہے . اور اپنے اپنے تجروبے سے اس ودھیا میں اضافہ کیا ہے . ایسے علم و گیاں کو لوکودھیا کہتے ہیں. یہی لوکودھیا ہند سماج کی جن جن میں ہے. اس ترہ سے ہر انسان گیانی ہے ، اسلئے انپڈ نہیں. اسکول کولیجوں میں پڑے لکھے لوگو انھ انپڈ اور ناکابل سمجھتے ہیں. انکا کہنا ہے کی انکی گربت اور بیروجگری کا کران اسکول کولیجوں میں علم نہ حاصل کرنا ہے. ایسی سمجھ سراسر گلت ہے. لیکن ایسا ہی ایک ماحول کا اگاج ہند میں آزادی کے بادکیا گیا جسنے ۱۹۹۰ کے باد جبردست رفتار پایی جسکا کارن مرکجی سرکار کی نیتیاں تھی.ڈشوں کے درمیان کھلی تجارت کا نتیزا یہ نکلا کی خانے پینے اور گھروں میں استمال کی جانے والی ہر چوٹی بڑی چیج باہر سے آنا شرو ہوئی جس وجہ سے ہند سماج کے کاریگر بروجگار ہو گئے.

جیسے کہ ۱۹۹۰ سے کبل ہر گھر میں کسی کسم کا لکڑی کا سامان ترکھان سے بنوایا جاتا تھا یا ایسی دکانوں سے خریدا جاتا تھا جو ستھانہ بازاروں سے مال اٹھاتے تھے ، لیکن اب تو ہر کسم کا سامان باہر سے لاکر بڑی بڑی دوکانو پے بچا جاتا ہے ، جس کارن ترکھانوں میں بیروجگاری بڑی ہے. اسی ترہ بڑے بڑے مال وجود میں آنے کی باد چھوٹے بڑے دکانداروں کا بازار میں ٹیکنا مشکل ہو گیا ہے. باہر کے ملکوں سے آیی گی چیجوں سے لوگوں کی گیاں یا علم میں کوئی اضافہ نہیں ہوا ہے لیکن لوکودھیا کی بنیاد پے ٹیکے ویوسایوں کو جبردست نکسان پہنچا ہے. ایک ایسا سماجک اور ارتھک نظام وجود میں آیا ہے جسمے نہ صرف گربت اور بیروجگاری بڑی ہے ، بدعنوانی میں بھی بےانتہا اضافہ ہوا ہے. اصلی مسایل تو یہی ہیں اور ان سب میں کسی بھی مجحب کو ماننے والوں کا کوئی ہاتھ نہیں ہے.

---

ధరిత్రీ సదస్సు సమయంలో కానీ,లేదా సహస్రాబ్ది మార్పు సమయానికైనా కూడా $2^0C$ స్థాయి ఉపశమనాన్ని రాజకీయ ఆర్థిక ఆధిపత్యానికి లోబడి జరిగే అర్థవంతమయిన పరిణామ మార్పుల ద్వార సాధ్యమయ్యేదేమో. కానీ వాతావరణ మార్పు అనేది సంచిత విషయం. ఇప్పుడు 2013వ సంవత్సరంలో అధిక ఉద్గార పారిశ్రామిక దేశాలలోని మనం వేరే దృశ్యాన్ని ఎదుర్కొంటున్నాం. ప్రస్తుతం మనందరం చేస్తున్న కర్బన దుబారాతో,ముందటి $2^0C$ కర్బన బడ్జెట్ కల్పించిన పరిణామ మార్పు అవకాశాన్ని జార విడుచుకున్నాం. రెండు దశాబ్దాల బుకాయింపూ, అబద్ధాలూ తరువాత ఈరోజు, మిగిలిన $2^0C$ కర్బన బడ్జెట్ మన రాజకీయ ఆర్థిక ఆధిపత్యంలో విప్లవాత్మకమయిన మార్పులను కోరుకుంటోంది. కొంతమంది వాతావరణ శాస్త్రవేత్తలు వారి పరిశోధన ఫలితాల అంతర్భావానికి బిత్తరపోయారంటే మనం ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఎక్కువమంది శాస్త్రవేత్తలు తమ తమ రంగాలలో, మంచు పలకల మందంను కొలవడం, భూవాతావరణ నమూనాలు నడపడం, సముద్ర ఆమ్లీకరణ అధ్యయనం చేయడం, వంటివి నిశ్శబ్దంగా చేసుకుంటూ పోతూ, ఆ క్రమంలో ఆస్ట్రేలియాకు చెందిన వాతావరణ నిపుణుడు, రచయిత అయిన క్లైవ్ హామిల్టన్ చెప్పినట్లుగా వారు"తెలియకుండానే రాజకీయ సాంఘిక క్రమాన్ని అనిశ్చిత స్థితికి గురిచేస్తున్నారు".

కానీ వాతావరణ శాస్త్రం యొక్క విప్లవాత్మకమయిన స్వభావాన్ని తెలిసినవారు చాలామంది ఉన్నారు. అందువల్లనే కొన్ని ప్రభుత్వాలు మరింత కర్బన త్రవ్వకాలకోసం వాటి వాతావరణ సమతుల్యత బాధ్యతను ప్రక్కన పెడుతున్నాయో అవి మరింతగా ఆ దేశ శాస్త్రవేత్తల నోరుమూయించడానికి ప్రయత్నిస్తున్నాయి. బ్రిటన్ పర్యావరణ, ఆహార, గ్రామీణ వ్యవహారాల విభాగం ముఖ్య శాస్త్ర సలహాదారుడు ఇయాన్ బోయిడ్ "శాస్త్రవేత్తలు విధానాలు మంచివా లేక చెడువా అని సలహా ఇవ్వడం" మానుకోవాలని, వారి అభిప్రాయాలను చొప్పించకూడదని సలహదారులుతో కలిసి పనిచేయడం ద్వారా, ప్రజా జీవితంలో నిరసనగా కాక హేతుబద్ధమైన గళంలాగా ఉండడం ద్వారా వ్యక్తం చేయాలని వ్రాయడం ఈ వ్యూహాన్ని మరింతగా బహిరంగంగా విశదం చేస్తుంది.

ఇది దేనికి దారి తీస్తుందో తెలుసుకోవాలంటే నేనుంటున్న కెనడాకు వచ్చి చూడండి. స్టీఫెన్ హార్పర్ సాంప్రదాయవాద ప్రభుత్వం ఎంతో కట్టుదిట్టంగా శాస్త్రవేత్తల నోళ్ళు మూయించడం, ఎన్నో అత్యవసర పరిశోధనా ప్రాజెక్టులను మూయించడంతో, జులై 2012లో, ఓ రెండువేల మంది శాస్త్రవేత్తలూ, మద్దతుదారులూ "సాక్ష్యం మరణానికి" సంతాపంగా ఒట్టావాలోని పార్లమెంట్ హిల్ మీద నాటకీయంగా అంత్యక్రియలు నిర్వహించారు. వారి బ్యానర్లు "శాస్త్రంలేదు, సాక్ష్యం లేదు, నిజంలేదు" అని చెప్పాయి.

కానీ నిజం ఎలాగైనా బయటకు వస్తూనే ఉంది. లాభార్జన, వృద్ధి ధ్యేయంగా యధావిధి వ్యాపారం జీవరాశి మనుగడను అస్థిరత్వానికి గురిచేస్తున్నదన్న నిజం ఇక ఎంతమాత్రము పత్రికలలో చదువుకునే సామాన్య విషయంకాదు - తొలి గుర్తులు మన కళ్ళ ముందు సాక్షాత్కారిస్తున్నాయి. సంఖ్యాపరంగా పెరుగుతున్న మనలాంటి వారు వాటికి అనుగుణంగా స్పందిస్తున్నారు. బాల్కంబ లో ఫ్రాకింగ్ ని అడ్డుకోవడం ద్వారా; రష్యన్ జలాలలో ఆర్కిటిక్ త్రవ్వకాలకు తయారీలో కలుగజేసుకోవడం ద్వారా (వ్యక్తిగతంగా ఎంతో నష్ట పోయి); తారు ఇసుక ఆపరేటర్స్‌ను ప్రత్యేక ప్రతిపత్తిని అతిక్రమించినందుకుగాను న్యాయస్థానాలకు లాగడంద్వారా; ఇంకా అనేక లెక్కలేనన్ని చిన్నా పెద్దా ప్రతిఘటనల ద్వారా. బ్రాడ్‌వెర్నర్ కంప్యూటర్ నమూనాలో అనిశ్చిత స్థితి యొక్క బలాలను నెమ్మదింపు చేసే "ఘర్షణ" ఇదే. గొప్ప వాతావరణ ప్రచారకర్త బిల్ మెకిబ్బెన్ దీనిని భూ గ్రహం తాప జ్వరం పై తీవ్రంగా పోరాడుతున్న రోగనిరోధక శక్తిగా పిలుస్తాడు.

ఇది విప్లవంకాదు ఒక మొదలు. ఇది మనకు యీ గ్రహం పైన, స్పష్టంగా తక్కువ ప్రమాదకరమైన దాని పైన, ఎలా బ్రతకాలో తెలుసుకునే ప్రయత్నానికి కొంత సమయాన్నివ్వవచ్చు.

మూలం : నవోమి క్లైన్ (అక్టోబర్ 29, 2013,న్యూస్టేట్స్‌మెన్‌లో ప్రచురించినది)

**అనువాదం : పొన్నపల్లి కృష్ణప్రసాద్**

**మీకు తెలుసా!**

**పంటల చీడపీడలకోసం భూమిలోనూ, మొలకెత్తిన మొక్కల మీద, పెరిగిన పువ్వులు, కాయలు, ఆకులమీద వాడే క్రిమిసంహారక, రసాయనిక మందులవల్ల ఆస్తామా, వయస్సుతో పాటు మెదడు పెరగకపోవడం (ఆటిజం), వ్యంధత్వం, మధుమేహవ్యాధి, వణుకుడువ్యాధి, మతిమరుపువ్యాధి, రాచపుండు (క్యాన్సర్)వంటి జబ్బులొస్తాయని మీకు తెలుసా?**

**- తటవర్తి నారాయణరావు**

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. A.P.- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**BOOK - POST PRINTED MATTER**
**16 DECEMBER - 2013**

**To**

---

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. A.P.- 60
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. A.P.-500 060.**